పోలియోను నిర్మూలిద్దాం

- **అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**

అచ్చంపేట, మార్చి 3 : చిన్నారుల్లో పోలియో వ్యాధి నివారణకు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఆదివా రం పట్టణంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కేం ద్రాలను ప్రారంభించారు. రెండురోజుల పాటు వైద్యసిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఆయన వెంట నాయకులు రాజేందర్,కౌన్సిలర్‌గౌరీ శంకర్ పాల్గొన్నారు.

బస్సుల్లోని చిన్నారులను గుర్తించాలి

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 3 : జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ, ఈదమ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పో లియో కేంద్రాలను డీఎంహెచ్‌వో సుధాకర్ లాల్ ఆదివా రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ పరిధిలో ఉన్న చిన్నారులను గుర్తించి పోలియోచుక్కలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్, ప్రోగ్రాంఅ ధికారి కృష్ణమోహన్ ఉన్నారు.

కొల్లాపూర్‌లో...

కొల్లాపూర్, ఫిబ్రవరి 3 : పోలియో మహమ్మారిని తరిమి చిన్నారుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేద్దామని జిల్లా అదనపు వైద్యాధికారి వెంకట్‌దాస్ పిలుపునిచ్చారు. ఆదివారం కొల్లాపూర్ సివిల్ దవాఖానలో చిన్నారులకు ఆయన చుక్కల మందు వేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో పెంట్లవెల్లి పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామ్మోహన్, ఫార్మాసిస్టులు, హెల్త్ అసిసెంట్లు పాల్గొన్నారు. కాగాకొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల్లో ఆదివారం 9,048 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు పెంట్లవెల్లి పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. రెండు మండలాల్లో 8,193 మందికి, సింగవట్నం జాతరలో 855 మంది చిన్నారులకుచు క్కలు వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, మార్చి 3 : చిన్నారులకు వారి తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా ఆరోగ్య ప్రోగ్రాం అధికారి సాయినాథ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శివకుమార్, శ్రీకాంత్, తేజశ్విని, మేఘనారెడ్డి, పర్యవేక్షకులు, సిబ్బంది ఉన్నారు.

అచ్చంపేటలో...

అచ్చంపేట టౌన్, మార్చి 3 : చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని కౌన్సిలర్ గోపిశెట్టి శివ అన్నారు. 18వవార్డులో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించి చుక్కలమందు వేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం నిర్మలాబాయి, సైదమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో...

కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్, మార్చి 3 : పోలియో రహిత సమాజ నిర్మాణానికి పాటు పడదామని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పిలుపునిచ్చారు.ఐదేండ్లలోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. రఘుపతిపేట, తోటపల్లిలో 24 గ్రామాల్లో రఘుపతిపేట, తోటపల్లిలో 6,226మంది చిన్నారులకు పోలీయో చుక్కల వైద్యసిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు వేశారు.

కల్వకుర్తిలో చిన్నారికిపో లియో చుక్కలు వేస్తున్నము న్సిపల్‌చైర్మన్‌ఎడ మ్మసత్యం

మన్ననూర్‌లో..

అమ్రాబాద్, మార్చి 3 : మండలంలోని మన్ననూర్‌లో ఏర్పాటుచేసిన కేంద్రంలో జెడ్పీటీసీ అనురాధ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ శంభుశోభ, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో...

వెల్దండ, మార్చి 3 : పోలియోపై ప్రజల్లో అవగాహన కల్పించి మహమ్మారిని తరిమికొడదామని మాజీ ఎంపీ మల్లురవి అన్నారు. ఆకార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మైసిగండి శ్రీనివాస్‌గౌడ్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, మోతిలాల్‌నాయక్, ఎర్రశ్రీను, పుల్లయ్య ,రమేశ్ ఉన్నారు.

చారకొండలో..

చారకొండ, మార్చి 3 : మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు డివిజన్ స్పెషల్ అధికారి లక్ష్మణ్, మండల వైద్యాధికారి మంజుభార్గవి అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ ప్రమీల, సీహెచ్‌వో శేఖర్‌రెడ్డి, హెచ్‌ఈవో ఎన్టీపీచారి పాల్గొన్నారు.

అచ్చంపేట: చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

కోడేరులో 3,911మందికి..

కోడేరు, మార్చి 3 : బస్టాండ్‌లో చిన్నారులకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి దశరథం పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో మొత్తం 3,998 మంది చిన్నారులు ఉండగా 3,911 మందికి పోలియో చుక్కలు వేశామన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నారాయణ, హెల్త్ అసిస్టెంట్ మల్లేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, మార్చి 3 : మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో చిన్నారులకు డాక్టర్ రోహిత్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది ఏఎన్‌ఎంలు ఉన్నారు.

పెంట్లవెల్లిలో 98.6శాతం నమోదు

పెంట్లవెల్లి, మార్చి 3 : మండలంలో పల్స్ పోలియో 98.6శాతం నమోదైనట్లు మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు

తాడూరు మండలంలో..

తాడూరు, మార్చి 3 : మండలంలో ఐదేండ్లలోపు చిన్నారులు 4,064 మంది ఉండగా వారి కోసం 26 బూత్‌లు, మూడు రూట్లలో 104 మంది సిబ్బందిని నియమించినట్లు డాక్టర్ కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు సంతోష్, అభిరామ్, సీహెచ్‌వో ఆహ్మద్ అలీ, సూపర్‌వైజర్లు ఉన్నారు.

బల్మూరులో..

బల్మూరు, మార్చి 3 : మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతమైందని వైద్యాధికారి తారాసింగ్ తెలిపారు. సోమవారం ఇంటింటికీ వెళ్లి వేయాలని సిబ్బందికి సూచించారు.

ఉప్పునుంతలలో 2,883 మందికి..

ఉప్పునుంతల, మార్చి 3 : మండలంలో 2,942 మంది చిన్నారులు ఉండగా ఆదివారం 2,883 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యురాలు గీత తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి బిక్కూలాల్, ఎంపీహెచ్‌వో మధునాయక్, పీహెచ్‌ఎన్ జోన్స్ పాల్గొన్నారు.

చారకొండలో...

చారకొండ, మార్చి 3 : 17 పంచాయతీల్లో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు డివిజన్ స్పెషల్ అధికారి లక్ష్మణ్, మండల వైద్యాధికారి మంజుభార్గవి అన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ ప్రమీల, సీహెచ్‌వో శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వంగూరులో...

వంగూరు, మార్చి 3 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం జాతీయ పల్స్ పోలియే కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 3170 టార్గెట్ వుండగా 3011 మంది చిన్నారులకు వైద్య సిబ్బంది సుధాకర్ ఆధ్వర్యంలో పోలియో వేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కొల్లాపూర్ దవాఖానలో పోలియోచుక్కలు వేస్తున్న వైద్యసిబ్బంది

నాగర్‌కర్నూల్‌లో పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా వైద్యాధికారి

చారకొండలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారులు

కల్వకుర్తి:త ర్నికల్‌లో పోలియోచుక్కలు వేస్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

అచ్చంపేట టౌన్, మార్చి 3 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు దేశ్యా నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న మోదీ ఉన్న ఉద్యోగాలకు గ్యారెంటీ లేకుండా చేస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసీ, రైల్వే, బ్యాంకు, రోడ్లు, విమానయాన, ఉక్కు పరిశ్రమ వంటి భారీ పరిశ్రమలను ప్రైవేటీకరించడం దుర్మార్గమన్నారు. పంటకు గిట్టుబాటు ధర కావాలని ఢిల్లీలో పోరాటం చేస్తున్న రైతులపై పోలీసులతో దాడులు చేయించడం హేయమైన చర్య అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో సీపీఎం కార్యదర్శులు మల్లేశ్, నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నసీ పీఎంనా యకులు

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, మార్చి 3 : ఎంపీ ఎన్నికల్లో మతతత్వ పార్టీ బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. ఆదివారం ఉప్పునుంతలలో జరిగిన పమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం దుర్మార్గమన్నారు. సమావేశంలో నాయకులు మల్లేష్, నాగరాజు, లాల్ మహ్మద్ పాల్గొన్నారు.

చౌడేశ్వరీదేవి ఉత్సవాలు ప్రారంభం

బిజినేపల్లి, మార్చి 3 : మండలకేంద్రంలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో ఆదివారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు చేశారు. హోమాలు, కుంభం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం బండ్లు, బోనాల ఊరేగింపు చేపట్టనున్నారు.

నిత్యాన్నదానానికి ముస్లిం యువకుడు రూ.లక్ష విరాళం

అచ్చంపేట టౌన్, మార్చి 3 : ఉమామహేశ్వర ఆలయంలో నిత్యాన్నదానానికి అచ్చంపేట పట్టణానికి చెందిన మన్సూర్ పెద్ద కుమారుడు ఎస్‌కే మినాజ్ ఆదివారం విరాళం అందజేశారు. ఉమామహేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే క్షేత్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. నిత్యాన్నదానానికి తనవంతుగా రూ.1,00,116ను ఆలయ చైర్మన్ సుధాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, దాతలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

అచ్చంపేట రూరల్, మార్చి 3 : అన్నిదానాల్లోకెల్ల అన్నదానం గొప్పదని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం నడింపల్లి-అచ్చంపేట వైజంక్షన్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నియోజకవర్గ వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది భాగస్వాములయ్యారు. శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్న శివస్వాములకు అన్నదానం చేసేందుకు ఒక్కరోజుకు అవసరమైన వంటసామగ్రి, పండ్లను భక్తులకు పంపిణీ చేశారు.

ఆకాశవాణిలో మధుసూదనశర్మ ప్రసంగాలు

కొల్లాపూర్, మార్చి 3 : తెలుగు భారతి సంస్థ ప్రధాన కార్యదర్శి వేదార్థం మధుసూదనశర్మ ప్రసంగాలు ఈనెల 5, 12, 19, 26 తేదీల్లో ఉదయం 6:10 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ద్వారా ప్రసారమవుతాయని ఆయన ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పిస్తున్న ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం అధికారులు, సిబ్బందికి మధుసూదనశర్మ కృతజ్ఞతలు తెలిపారు.

వ్యకాస సమావేశాన్ని విజయవంతం చేయాలి

చారకొండ, మార్చి 3 : జిల్లా కేంద్రంలో ఈనెల 5న నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత స్థాయి విజయవంతం చేయాలని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ సమస్యలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యకాసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు హాజరవుతున్నట్లు చెప్పారు. మండలంలోని ఉపాధి కూలీలు, మేట్లు, వాచర్స్ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

2011 నుంచి పోలియో కేసులు నిల్

దవాఖానకు తనిఖీ చేస్తున్న రాష్ట్ర బృందం సభ్యులు

- **పీహెచ్‌సీని తనిఖీ చేసిన రాష్ట్ర బృందం**

తాడూరు, మార్చి 3 : పల్స్ పోలియో కార్యక్రమం అమలుపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య బృందం ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు రామాంజనేయులు, నర్సింహులు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్‌తో సమావేశమై రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో 2011 నుంచి ఇప్పటివరకు పోలియో కేసులు నమోదు కాలేదన్నారు. ఐదేండ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులతో పాటు వైద్యాధికారులు కృష్ణ, సంతోష్, అభిరామ్ తదితరులు ఉన్నారు.

శివమాలధారులకు అల్పాహారం పంపిణీ

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 3 : జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో లలితా సహస్రనామ సేవా ట్రస్ట్‌ఆ ధ్వర్యంలో శ్రీశైలానికి కాలినడకన వెళ్తున్న శివమాలధారులకు అన్నప్రసాదం, పండ్లు, ఫలహారాలను ట్రస్ట్ అధ్యక్షురాలు వరలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుంచి శివరాత్రి వరకు ప్రతి రోజు ఉదయం పండ్లు, అల్పాహారం, మధ్యాహ్నం అన్నప్రసాదం, సాయంత్ర పండ్లు, అల్పాహారం, తాగునీరు పంపిణి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఓంనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform that my client Smt. Chakali Venkatamma W/o Chakali Niranjan lost her original documents 8543/2022, date 13-12-2022 for H.No.2-55, Ext. 176.5 Sq.yards situated at Kummera village and Rectification deed Doc. No.1259/2023, date 2-3-2022 for the above said property while travelling on bike from Nagarkurnool to Antharam Village they made lot of search but could not found the same. She went to Police Station Nagarkurnool and lodge complaint for the same. After due search by police the SI of Police Nagarkurnool gave missing certificate No. 15202810231454184117, Date 28-10-2023 and replied that they made efforts to traceout missing documents but cloud not traced. if any person found these documents please hand it over to me.

LAKSHMIKANTHA RAO
Advocate
1-4-143, Newtown, Mahabubnagar
Cell:9963496602

ఆదివాసీలకు రాగి పాయసం పౌడర్

కొల్లాపూర్, మార్చి 3 : నల్లమల అటవీ ప్రాంతంలోని అమరగిరిలో ఉన్న 60 ఆదివాసీ కుటుంబాలకు అన్నపూర్ణ బెంగళూరు సహకారంతో రాగి పాయసం పౌడర్‌ను అందజేశారు. కొల్లాపూర్ ట్రస్ట్ ఇన్‌చార్జి అర్జున్‌గౌడ్, నార్లాపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బసీర్ అహ్మద్ ఆదివారం పౌడర్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. అన్నపూర్ణ ట్రస్ట్ వారు పంపిన రాగి పాయసం పౌడర్‌ను ఆదివాసీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ ట్రస్ట్ మధుసూదన్‌శర్మకు ఆదివాసీ సంఘం మండల నాయకుడు, అమరగిరి మాజీ ఉపసర్పంచ్ మల్లేశ్, గ్రామ యువకుడు భరత్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	AP21TY 2956	MAHINDRA BOLERO MAXI TRUCK	2014
2	TS29A 8986	MAHINDRA 575 DI	2017

పై వాహనాలు తేది : 05-03-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్థు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375.
నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

అసెంబ్లీ ఎన్నికలకు మించి పనిచేయాలి

- **ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు**

నాగర్‌కర్నూల్, మార్చి 3 : అసెంబ్లీ ఎన్నికలకు మించి పార్లమెంట్ ఎన్నికల కోసం కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సమీక్షను జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించే పరిస్థితులు వచ్చాయన్నారు. సమావేశంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, మాజీ ఎంపీ మల్లు రవి, గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నమ ంత్రిజూ పల్లి కృష్ణారావు

పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

వంగూరులో విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

వంగూరు, మార్చి 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2002-03సంవత్సరంలో 10వతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలందరికీ రూ.500కే గ్యాస్ సిలిండర్

- **అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**

అచ్చంపేట టౌన్, మార్చి 3 : పేదలందరికీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో గ్యాస్ వినియోగంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా పేదలందరికీ 14.2 కేజీల గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారన్నారు. అదేవిధంగా గ్యాస్ వాడకంపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్, రామనాథం, రఘురాం, భారత్ గ్యాస్ మేనేజర్ గోపాల్ యాదవ్, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

పథకాలు ప్రజలకు అందాలి

బల్మూరు, మార్చి 3 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచించారు. ఆదివారం పాలిశెట్టిపల్లి శివారులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, గిరిగౌడ్, రమేశ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, తిరుపతయ్య, గోవర్ధన్‌సాగర్, వెంకటయ్య, అనిల్‌గౌడ్, శివ తదితరులున్నారు.

తగ్గుతున్నవే రుశనగ ధర

- **గరిష్ఠంగా రూ.7090**

కల్వకుర్తి,మార్చి 3 : రైతులకు వేరుశనగ ధర కన్నీళ్లు తెప్పిస్తున్నది. వేరుశనగను విక్రయించేందుకు మార్కెట్‌కు తీసుకొచ్చిన రైతులు ధరలు చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని మదనపడుతున్నారు. రోజురోజుకు వేరుశనగ ధరలు తగ్గుతుండటంతో ఏదో ధరకు పంట విక్రయించాల్సిన దుస్థితి దాపురించిందని రైతులు వాపోతున్నారు. ఆదివారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కు 167 మంది రైతులు 4,991 బస్తాల వేరుశనగను విక్రయించేందుకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం తర్వాత వ్యాపారులు రైతులు తీసుకువచ్చిన వేరుశనగ ధాన్యానికి ధరలు నిర్ణయిస్తూ టెండర్లు వేశారు. గరిష్ఠంగా రూ.7,090, కనిష్ఠంగా రూ.4,001, సాధారణ ధర రూ.6,300 నిర్ణయిస్తూ వేరుశనగను కొనుగోలు చేశారు. అదేవిధంగా ఇద్దరు రైతులు 5 బస్తాల కందులను మార్కెట్‌కు తీసుకొచ్చారు. రూ.9,029 ధర నిర్ణయిస్తూ కందులను కొనుగోలు చేశారు.

కల్వకుర్తివ్యవ సాయ మార్కెట్‌కురై తులుతీ సుకొచ్చినవేరు శనగ

చలువ పందిళ్లలో సేదతీరుతున్న శివస్వాములు

శ్రీశైలంలో భక్తుల సందడి

శ్రీశైలం, మార్చి 3 : శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుంచి స్వామి, అమ్మవార్ల దర్శనానికి క్యూలో ఉండి అలంకార దర్శనం చేసుకుంటున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. శివస్వాములకు ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేసి మాల విరమణ చేయిస్తున్నారు. యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను దుర్వినియోగం చేయకుండా ప్రతిఒక్కరూ వినియోగించుకునేలా చూడాలని ఈవో పెద్దిరాజు భక్తులను కోరారు. అన్నదాన భవనంలో అల్పాహార, భోజన సదుపాయాలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

అలరిస్తున్న కళారాధనలు

ఆలయ దక్షిణ మాడవీధిలో ఏర్పాటు చేసిన కళారాధన వేదికతోపాటు పుష్కరిణి, నిత్యకళా వేదిక, శివదీక్షా శిబిరాల్లో భూకైలాస్ హరికథా గానం, శివపార్వతుల కథాగానం, సత్యహరిశ్చంద్ర నాటికలతోపాటు కూచుపూడి, భరతనాట్య, ఇతర సాంస్కృతిక, నాటకాలు కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కాగా వేలాది భక్తులు వీక్షించారు.

పట్టు వస్త్రాల సమర్పణ

భ్రమరాంబ, మల్లికార్జునస్వామివార్లకు ఇంద్రకీలాద్రి శ్రీదుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం నుంచి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆదివారం సాయంత్రం విజయవాడ నుంచి చైర్మన్ కె.రాంబాబు, ఈవో కేఎస్ రామారావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చక వేదపండితులు ఆలయ ప్రధాన గోపురం వద్దకు చేరుకోగా వారికి శ్రీశైల దేవస్థానం చైర్మన్ చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చక వేదపండితులు పట్టువస్త్రాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించారు.